# నిర్మల హృదయం

పి. రామగోపాలరావు

నిర్మల ఆరోజే ఆఫీసులో టైపిస్టుగా ఛార్జి పుచ్చుకుంది. మేనేజరు గారు ఆఫీసుకువస్తూ నిర్మలను తనవెంట తీసుకువచ్చి, మొదట ఆమెను హెడ్‌క్లర్కు శేఖరానికి పరిచయం చేశాడు 'నమస్తే' అందామె రెండుచేతులు పైకెత్తి నమస్కారం పెడుతూ. 'నమస్తే' అన్నాడు తిరిగి శేఖరం. తరువాత అతడామెను మిగతా క్లర్కులందరికి పరిచయం చేశాడు. సాధారణంగా టైపు చేయవలసిన కాగితాలు తనదగ్గరే ఉంటాయి కాబట్టి ఆమె సీటును తనసీటు ప్రక్కనే అరేంజి చేశాడు శేఖరం. నిర్మల బాగా బుద్ధిమంతురాలిలా కన్పించింది శేఖరానికి. మధ్యాహ్నం లంచి సమయంలో టీతాగడానికి, "వస్తారా?" అని అడిగాడు శేఖరం మర్యాదకు. ఫ్లాస్కు తెచ్చుకోలేదు కాబట్టి తప్పించుకోవడానికి అవకాశం దొరకలేదు నిర్మలకి. ఆమె కూడా మర్యాదకి అతనితో పాటు హోటల్లోకి నడిచింది. ఆ ఆఫీసు క్లర్కులందరూ సాధారణంగా అక్కడికే వస్తారు. వీరిద్దరినీ చూస్తూ అసూయతో "కాజేశాడురా! శేఖరం!" అనుకున్న క్లర్కులు లేకపోలేదు.

నిర్మల బి. ఏ. చదువుకుంది. కాలేజీ రోజుల్లో ఆమె ఆశయాలు, ఆదర్శాలు మహోన్నతంగా ఉండేవి. మహిళా సంఘ కార్యక్రమాల్లో పాల్గొని స్టేజీలెక్కి, స్త్రీలలో ఉన్న బలహీనతలు సంఘంలో వారి స్థానం, వారి అభ్యుదయం మొదలైన విషయాలను గూర్చి గంటలకొద్దీ ఉపన్యాసాలిచ్చేది. ఆమె సోషల్ లేడీగా చాలా ప్రసిద్ధి పొందింది ఆ ప్రాంతంలో. స్త్రీలు పురుషులతో సమానమని వారి విలువైన జీవితం వంటింటికంకితం కాగూడదని, నిర్మల వాదించేది ఆరోజుల్లో. తన ఆశయాలకూ, ఆదర్శాలకూ అనుగుణంగా నిర్మల చివరికి ఆఫీసులో ఉద్యోగం చేయడానికి కూడా ఒప్పుకుంది. నిర్మల ఏకాకి. ఆమెకు తల్లి చిన్నప్పుడే కరువైపోయింది. ఎలిమెంటరీ స్కూలు మాస్టరైన ఆమెతండ్రి, ఆమెను బి. ఏ. చదివించి, సంబంధాలు దొరకక, అదే బెంగతో మంచమెక్కి పోయాడు.

సాయంత్రం ఐదుగంటలు అవుతూంది. క్లర్కులందరూ ఒక్కసారి జైలులోంచి విడుదలైన ఖైదీలవలె గట్టిగా ఊపిరిపీల్చి, ఇంట్లోవారి, వారి శ్రీమతులిచ్చే కాఫీలగురించి మనస్సులో ఊహలు చేసుకుంటూ, రోడ్డుమీద పడ్డారు. శేఖరం తనసీటులోంచి లేచి, ఇంకా ఏవో కాగితాలు టైపు చేస్తున్న నిర్మలని చూచి "అవలా పడేయండి. రేపు చూచుకోవచ్చు" అన్నాడు. నిర్మల లేచేవరకు శేఖరం ఆమెకోసం ఎదురు చూడసాగాడు. ఇద్దరూ కలిసి రోడ్డుమీద పడ్డారు. ఏదో మాట్లాడిద్దామనే ఉద్దేశ్యంతో శేఖరం 'మీ ఇల్లెక్కడ?' అని అడిగాడు. "చిక్కడపల్లిలో" అందామె ముక్తసరిగా.

"అరె! మా ఇల్లు అక్కడే, ఇన్నాళ్ళకి ఓ సహాయం దొరికింది. రోజూ ఒక్కణ్ణే రావాల్సి వచ్చేది."

శేఖరం సంతోషాన్ని వెలిబుచ్చాడు. క్రమంగా ఆమెను ప్రశ్నలడుగుతూ ఆమె పరిస్థితులన్నీ గ్రహించాడు. ఆమె ప్రస్తుతం ఎవరో బంధువులింట్లో ఉంటోందని, గది దొరకక అవస్థపడుతోందని తెలుసుకున్నాడు. 'నేను ప్రయత్నం చేస్తానులెండి" అని హామీ కూడా ఇచ్చేశాడు. ఎందుకో నిర్మలంటే శేఖరానికి ఒకరకమైన సదభిప్రాయం, బాంధవ్యం మొదటిచూపులోనే ఏర్పడింది. కాని నిర్మల మాత్రం అతనిగురించి ప్రత్యేకంగా ఏమీ అనుకోలేకపోయింది, కాని శేఖరానిది ఆకర్షణీయమైన ఆకారం అని మాత్రం అనుకుంది.

మర్నాడు ఆఫీసులో శేఖరం నిర్మలకి ఒక మంచివార్త చెప్పాడు. నారాయణగూడాలో ఒక గది రెడీగా ఉంది. అద్దె 15 రూ. నిర్మల వెంటనే అడ్వాన్సు ఇచ్చి గది కుదుర్చుకొని, మర్నాడు చేరడానికి నిర్ణయించుకుంది. "చాలా, చాలా థాంక్సండీ శేఖరంగారూ! ఎంతో ఋణపడి ఉంటానండీ!" అంది నిర్మల కృతజ్ఞతతో. "అబ్బే! ఇంతమాత్రానికే అంత ఇదైపోతారేంటండీ. మీరూ, నేనూ సహోద్యోగులం కాబట్టి. ఆ మాత్రం సహాయం చేయటం నా ధర్మం." అన్నాడు శేఖరం నిర్వికారంగా. హోటలుకు డబ్బు తగలేసే బదులు స్వయంగా వంటచేసుకోదలిచింది నిర్మల. ఆమెకు ఆవిషయంలో, ఆమెకు ఎంతో సహాయంచేశాడు. పాత్రలు వగైరా కొనడం, పాలవాడిని, చాకలివాడిని కుదర్చడం మొదలైన విషయాల్లో శేఖరం నిర్మలకి ఎంతో సహాయంచేశాడు.

ఆఫీసులో నిర్మల సాధారణంగా అందరితో దూరంగానే ఉండేది. అందరికంటె శేఖరం అంటే నిర్మలకి చనువెక్కువ. శేఖరం తరుచుగా ఆమె ఇంటికివచ్చి, ఆమె పరిస్థితుల్ని తెలుసుకొని, కావలిస్తే సహాయం చేస్తూ, ఆమె ఇచ్చే కాఫీ తాగిపోయేవాడు. ఇతర క్లర్కులలో కూడా కొందరు ఆఫీసు విషయాలపై ఆమెఇంటికి వచ్చేవారు.

ఆఫీసుపనిలో నిర్మలదిట్ట. ఆమె ఒక్కొక్కప్పుడు పొద్దు దాటినా ఏదో కాగితాలు టైపు చేస్తూ కూర్చునేది, శేఖరం వచ్చి పిలిచేదాకా. ఒక నాడలాగే నిర్మల టైపు చేస్తూంది. శేఖరంవచ్చి ఆమె ప్రక్క నిల్చుని 'టైము దాటిందండీ! ఎక్కువపని చేసినందుకు ఇక్కడ ఎక్కువ ఇవ్వరండీ!" అన్నాడు. నవ్వుతూ నిర్మల లేచింది. రోడ్డుమీద నడుస్తున్నంతసేపు శేఖరం మౌనంగా ఉన్నాడు. నిర్మల ఏదో అడుగుదామనుకుంది కాని అడగలేకపోయింది. చివరకి వారు చీలిపోయే సందువచ్చింది. నిర్మల "ఏమండీ! అలా ఉన్నారు. ఏం జరిగింది" అనడిగింది. "ఏం లేదండీ. కాస్త తలభారంగా ఉంది. కాస్తా అలా టాంకుబండు కేసి వెళ్తే అదే తగ్గుతుంది." శేఖరం ఏదో కప్పిపుచ్చుతున్నాడనిపించింది నిర్మలకి. "పదండి! నేనూ వస్తాను" అందామె.

ఆ అస్తమయ సూర్యుని కాంతికి ఎఱ్ఱగా మెరుస్తూ లేచి పడుతున్న చిన్న, చిన్న అలల్ని చూస్తూ వారిద్దరూ బెంచీమీద కూర్చున్నారు. శేఖరం మౌనంగానే ఉన్నాడు. నిర్మల అతన్ని లోకంలోకి తేవడానికి, తన చిన్ననాటి ముచ్చట్లూ, కాలేజీ కబుర్లు చెప్పసాగింది. చివరికి విసుగెత్తి "ఏమండీ! ఏం అంతగా ఆలోచిస్తున్నారు ఎవర్ని గురించి" అంది. "నీ గురించే నిర్మలా! నీకు నాకూ బంధుత్వమేం లేదు. కాని ఆత్మబంధువులకంటె ఎక్కువైయ్యాం. మనం ఇలా ఎలా స్నేహితులమైనామో, ఈ మన స్నేహం ఇలా ఎంతవరకు సాగుతుందో అని ఆలోచిస్తున్నాను" శేఖరం సాలోచనగా అన్నాడు. వెంటనే నిర్మల లేచింది. ఆమె మొహంలో ఆందోళన తప్ప మరేంలేదు. 'వెళ్దాం! పదండి' అంది చివరికి.

కాంఫరాల్
బిళ్లలు
అజీర్ణ విరేచనములు, నీళ్లవిరేచనములు, కలరాకు అమోఘముగాపనిచేయును
అన్ని షాపులలో దొరకును
కాంఫరాల్ లేబరేటరీ, పాలకొల్లు.

# రాయల్ సొసైటీ సభ్యులైన సుప్రసిద్ధ వైజ్ఞానికులు ఆచార్య టి. ఆర్. శేషాద్రి

ఈ సంవత్సరం రాయల్ సొసైటీలో ఢిల్లీ విశ్వవిద్యాలయ రసాయనిక శాస్త్ర శాఖ ప్రధానాచార్యులు శ్రీయుతులు టి. ఆర్. శేషాద్రిగారికి సభ్యత్వం లభించిందన్నవార్త భారతీయ రసాయనిక శాస్త్రజ్ఞులందరికి ఆనందాన్ని కల్గించింది. "వృక్ష సంబంధమైన రంగుల (Plant Colouring matters)" మీదనూ, తత్సంబంధమైన విషయముల మీదనూ, వారు చేసిన ఉత్తమ పరిశోధనలకు గాను రాయల్ సొసైటీవారు శ్రీ శేషాద్రిగారికి సొసైటీ సభ్యత్వాన్నిచ్చి గౌరవించారు. రాయల్ సొసైటీలో సభ్యత్వాన్ని పొందిన మొదటి అంగారిక రసాయనిక శాస్త్రవేత్త వీరే!

* * *

శ్రీ శేషాద్రిగారు 1900 వ సంవత్సరం ఫిబ్రవరి 3 వ తేదీన, మద్రాసురాష్ట్రంలో, కావేరీతీరంలోని "కులిత్తలై" గ్రామంలో ఒక సాధారణ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు.

1917 వ సంవత్సరంలో ఉన్నత విద్యాభ్యాసానికి మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో ప్రవేశించారు.

1927 వ సంవత్సరంలో మద్రాసు ప్రభుత్వం శ్రీ శేషాద్రిగారికి "ఓవర్సీస్ స్కాలర్‌షిప్" నియగా మార్చి నెలలో వారు ప్రపంచ విఖ్యాతి రసాయనికశాస్త్రవేత్త సర్ రాబర్ట్ రాబిన్‌సన్ దగ్గర పరిశోధన చేయడంకోసం మాంచెస్టర్ విశ్వవిద్యాలయానికి వెళ్ళారు. 1928 లో ప్రొఫెసర్ రాబిన్‌సన్ లండన్



శ్రీ టి. ఆర్. శేషాద్రి

విశ్వవిద్యాలయములోని రసాయనిక విభాగమునకు ప్రధానాచార్యులు కాగా ఆయనతో కూడ శేషాద్రిగారు లండన్ విశ్వవిద్యాలయానికి వెళ్ళారుగాని పిహెచ్. డి థీసిస్ మాత్రం మాంచెస్టర్ విశ్వవిద్యాలయానికే సమర్పించారు. గ్రాజ్ లో ప్రొఫెసర్ ఎఫ్. ప్రెగల్ వద్ద కొంతకాలం "మైక్రో ఎనాలిసిస్"లో శిక్షణ పొందిన తరవాత ఎడింబరో విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ జి. బార్గర్ వద్ద "ఆల్కలాయిడ్లలోను" షెఫ్ పట్టణంలో కొకొరాన్‌వద్ద "ఎగ్రికల్చరల్ ఎనాలిసిస్" లోను పరిశోధనలు జరిపారు.

శ్రీ శేషాద్రిగారు, మొట్టమొదట 'మలేరియా వ్యాధినిరోధకాల(Anti-malarials) గూర్చి పరిశోధన చేశారు. తరువాత "క్రిమినాశినుల (Insecticides) "మీదను", 'కూమరినుల (Coumarins)" మీదను, "క్వినోనుల (Quinones)" మీదను, "లైకెన్ల రసాయనిక శాస్త్రము (Chemistry of lichens)" లోను విశేషంగా పరిశోధనలు జరిపారు.

* * *

శేషాద్రిగారి శిష్యవాత్సల్యం అనుపమానమైనది. వీరు విద్యార్థులకు ఎందరకో చాలా సహాయం చేశారు. వారి శిష్యుల్లో చాలామంది ఉన్నతోద్యోగులలై తమ స్థానాల్లో ఉన్నారు. తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రధాన రసాయనిక శాస్త్రాచార్యులు ప్రొఫెసర్ కె. నీలకంఠం, ఆంధ్ర విశ్వవిద్యాలయ ఫార్మసీ ప్రధానాచార్యులు ప్రొఫెసర్ ఎస్. రంగస్వామి, టెక్నాలజీ అధ్యక్షుడు ప్రొఫెసర్ సి. వెంకటరావు, ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రధాన రసాయనిక శాస్త్రాచార్యులు ప్రొఫెసర్ ఎస్. వి. సుబ్బారావు అన్నామలై విశ్వవిద్యాలయ ప్రధానరసాయనిక శాస్త్రాచార్యులు ప్రొఫెసర్ వి. బాలయ్య, డెహ్రాడూన్ ఫారెస్ట్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ అసిస్టెంట్ డైరెక్టర్ డా|| పి. ఎస్. రావు గారలు వీరి శిష్యులే. శేషాద్రిగారివద్ద పరిశోధనచేసి ఇప్పటికి 57 మంది డాక్టరేట్లు సంపాదించారు.

* * *

ఈ సంవత్సరం ఫిబ్రవరి 3 వ తేదీ శ్రీ శేషాద్రిగారి విద్యార్థులు వారి షష్టిపూర్త్యుత్సవం ఢిల్లీలో జరిపించారు.

భగవంతుడు వారికి ఆయురైశ్వర్యారోగ్యములనిచ్చి అనుగ్రహించుగాక!

శ్రీ పోరూరి శ్రీనివాసరావు

# నిర్మలహృదయం

శేఖరం మాట్లాడకుండా ఆమెను అనుసరించాడు.

నిర్మల మనస్సంతా వికలమైంది. స్నేహితుడుగా ఆమె శేఖరాన్ని ఎంతో గౌరవించింది. కాని శేఖరం ఆమెను అపార్థం చేసుకున్నట్లుగా ఇవాళ్టి అతని మాటలబట్టి తెలుస్తోంది. నిర్మల మనస్సు పరిపరివిధాలా పోతోంది. కొన్ని రోజులనుంచి తాను శేఖరం ప్రవర్తనలో కనిపెట్టిన మార్పు యొక్క ఫలితం ఇదన్నమాట. ఐనా శేఖరాన్ని అక్కడే గట్టిగా మందలించి, బుద్ధి చెప్పలేని తన బలహీనతకి నిర్మల ఎంతో విచారించింది. శేఖరంయొక్క ఉద్దేశ్యం ఆమెకిప్పుడే స్పష్టంగా కన్పించింది. అతని మాటల్లోని అంతరార్థం ఆమెను శోధించింది. వెంటనే తను చేయాల్సిన ప్రతిక్రియను నిర్ణయించుకుంది.

మర్నాడు ఆఫీసులో మామూలుగా గడిచింది. సాయంత్రం శేఖరం ఇంటికి వచ్చేసరికి ఓ పెద్దకవరు అతనికోసం ఎదురు చూస్తోంది. శేఖరం గబా, గబా దాన్ని విప్పి చదివాడు. అది నిర్మల వ్రాసిన ఉత్తరం స్వయంగా ఇవ్వలేక పోస్టు ద్వారా పంపింది. 'అనవసరంగా నన్నపార్థం చేసుకున్నారు. ప్రకృతిలో స్త్రీ, పురుషుల స్నేహం అనగానే, వివాహం అనే మీరు అర్థం చేసుకున్నట్లు ఉంది. మీరు నేనూ స్నేహితులుగానే ఉండిపోదాం. క్షమించాలి శేఖరంగారూ! హృదయానికి బాధ కల్గిస్తే" ఇదే ఆ ఉత్తరంలోని పొడి ముక్కలు. శేఖరం మొహం వివర్ణమైంది. కొంతసేపటికి తేరుకొని శేఖరం ఒక కాగితంమీద ఏదో వ్రాసి దాన్ని పోస్టు చేశాడు.

తన పేర వచ్చిన ఆ ఉత్తరాన్ని ఆత్రంగా చదువుతుంది నిర్మల "నిర్మలా! (రెండవసారి ఏకవచనం ఉపయోగిస్తున్నాను క్షమించాలి) నువ్వు నన్ను అంతకంటే అపార్థం చేసుకున్నావు. నేను వివాహితుడనని నీకు తెలీదు కాబోలు. సందర్భం రాలేదు. నేను చెప్పలేదు. ఒకవిధంగా నా తప్పే. క్షమించు నిర్మలా. మా ఆవిడ విజయనగరంలో బి. ఏ. చదువుతోంది. ఇంకా మూణ్ణాలుగు రోజుల్లో కాపురానికి వస్తోంది. క్షమించు నిర్మలా తప్పంతా నాదే!

నిర్మల కళ్ళనుండి అప్రయత్నంగా నీళ్లు ప్రవహించాయి. 'నిజంగా శేఖరం ఎంత మంచివాడు. తప్పంతా తనమీదే వేసుకున్నాడు. పాపం అతని సున్నితమైన

(61-వ పేజీ చూడండి)

# నిర్మల హృదయం

(16-వ పేజీ తరువాయి)

హృదయం ఎంతగా నొచ్చుకుందో! ఎంత బాధపడిందో! నిర్మల పశ్చాత్తాపంలో మునిగిపోయింది. వెంటనే క్షమాపణ చెప్పుకోవాలనుకుంది.

"ఇవాళ మా ఆవిడ వచ్చేసింది నిర్మలా!" అన్నాడు శేఖరం ఆఫీసునుండి ఇంటికి వస్తూ నిర్మలతో రోడ్డు మీద. మళ్ళీ వెంటనే "నీ సంగతంతా చెప్పేశాను. రెండు గంటలు నవ్విన తర్వాత, నన్ను కోప్పడి ఆడిపోసుకుంది" అన్నాడు శేఖరం ఉత్సాహంగా. నిర్మల సిగ్గుతో కుంచించుకు పోయింది. రెండు క్షణాలు మాట్లాడలేకపోయింది. మెల్లిగా తేరుకొని "మీరెప్పుడు చూపిస్తారు మీ శ్రీమతిని" అనడిగింది.

"ఇప్పుడే కాదు! ఇంకా ఓ వారం గడవాలి. కొంచెం కొంచెం సర్దుకోవాలిగా"

'అబ్బ! — ఏమిటో ఆ సస్పెన్స్.'

"అది అంతేలే నిర్మలా!" శేఖరంలో ఉత్సాహం పెల్లుబుకుతూంది. అరగంటసేపు నిర్మలకి వాళ్ళ ఆవిడగురించి, ఆవిడకు మల్లె పువ్వుల మీదగల ప్రేమగురించి ఇలా, ఏవో, ఏవో చెప్పేశాడు.

నిర్మల ఉస్సూరంటూ ఇల్లు చేరుకుంది. ఇల్లంతా నిశ్శబ్దంగా ఉంది. తనొక్కతే ఒంటరిగా ఉంది ఆ ఇంట్లో. నిర్మల ఆలోచనలు సాగిపోతున్నవి. శేఖరం నిజంగా ఎంత అదృష్టవంతుడు. చిన్నతనంలో పెద్దక్లర్కు ఉద్యోగం దొరికింది. అతనూ, అతని భార్య హాయిగా ఉంటారట. ఆవిడది ఎంతమంచి హృదయం. నిజంగా శేఖరం లాంటి భర్త లభించడం, ఆవిడ పూర్వపుణ్య ఫలం. ఆవిడ జీవితం సార్థకం అవుతుంది. శేఖరం ఎంత హాయిగా చెప్పాడు అతనింటికి వెళ్ళగానే చేతికి మల్లెపూలందిస్తుందట. తరువాత వేడి, వేడినీళ్ళతో స్నానం చేయించి, టిఫినిస్తుందట. తరువాత ఇద్దరూ హాయిగా ఎటైనా షికారు కెళ్తారట. శేఖరం భార్య చాలా, చాలా అదృష్టవంతురాలు. తనకా అదృష్టం కలిగితే......

నిర్మలకి చటుక్కున తన ఆలోచనల్లోంచి మెళకువ వచ్చింది. ఆమె అయోమయంలో పడిపోయింది ఛీ! ఛీ! నేనెంత అర్థంలేకుండా ఆలోచిస్తున్నాను. శేఖరం వివాహితుడు. తాను అతన్ని గూర్చి ఆలోచించ తగదు కూడా" నిర్మలకి భయం వేసింది. తాను శేఖరంవైపు ఆకర్షింపబడుతోంది. శేఖరం భార్య అంటే ఆమెకు ఎందుకో అసూయ కలుగుతోంది. నిర్మల తన బలహీనతకు తానే విచారించింది. ఆమె కన్నులలో రెండు అశ్రుకణాలు అప్రయత్నంగా నిలిచాయి. ఎందుకో! వెంటనే ఆమె శేఖరాన్ని చూడాలనుకుంది. కన్నులు తుడుచుకొని బయలుదేరింది. శేఖరం ఇంటికి తాళం వేసి ఉంది. అది ఆమెను వెక్కిరిస్తున్నట్లుగా తోచింది. వాళ్ళిద్దరూ హాయిగా ఏ సినిమాకో వెళ్ళుంటారు. నిర్మల కళ్ళల్లో ఎందుకో నీళ్ళు తిరిగాయి. వాటిని తుడుచుకోవడానికి ప్రయత్నం చేస్తూంది. ఇంతలో ఎవరో పక్కవాటా ఆవిడ బయటకు వచ్చి "ఎవరు కావాలండీ!" అని అడిగింది. 'శేఖరం' గూర్చి అడిగింది నిర్మల. "ఏమో! ఆఫీసు నుంచి రాగానే ఓ అరగంట ఇంట్లో ఉన్నాడు. తర్వాత ఎటో వెళ్ళిపోయాడు." 'ఒక్కడే వెళ్ళాడా? లేక వాళ్ళ ఆవిడతో కూడా వెళ్ళాడాండీ?' ఎందుకో ఈ ప్రశ్న అడుగుతున్నప్పుడు ఆమె తడబడింది.

ఆమె ఎగాదిగా నిర్మలకేసి ఒకసారి చూచి, "శేఖరానికి ఇంకా పెళ్ళి కాలేదమ్మా. మొన్ననేగా ఎమ్.ఏ. ప్యాసు అయింది!" అంది ఆవిడ నవ్వుతూ. నిర్మలకి ఎటూ అర్థం కాలేదు. "నిజంగానా! మీకు తెలుసా" అంది ఆమె కంఠంలో ఆతుర్దా, ఆశ్చర్యం. అనుమానాలు తొణికిసలాడాయి.

"శేఖరాన్ని చిన్నప్పటినుంచి ఎరుగుదునమ్మా. తల్లిపోయినప్పటినుంచి నేనే పెంచానమ్మా. నాకు తెలీకుండా శేఖరానికి పెళ్ళేమిటి! అంత విడ్డూరంగా మాట్లాడతావేమమ్మా" నిర్మలకి ఎందుకో ఆశ్చర్యం కంటె ఆనందమే ఎక్కువ కల్గింది. ఆమె హృదయం పొంగి, పరవశమౌతోంది. ఎలా ఇంటికి చేరగలిగిందో ఆమెకే తెలీదు, శేఖరానికి పెళ్ళి కాకపోతే తనకెందుకింత ఆనందం కలుగుతుందని మొదట ఆమెకు అర్థం కాకపోయినా, ఆమె తన హృదయాన్ని మోసపుచ్చుకోలేకపోయింది.

ఎవరో తలుపులు తట్టారు మందంగా, అందంగా. 'శేఖరం' అని అనుకుంటూనే తలుపుతీసింది నిర్మల. ఎదురుగా శేఖరం. చేసిన అల్లరి అంతా కనబడేటంత చిన్న చిరునవ్వుతో ఎదురుగ శేఖరం. నిర్మల తలెత్తలేకపోయింది. ఆమె బుగ్గలు గులాబీలే అయాయి "నిర్మలా!" అన్నాడు శేఖరం. ఆ పిలుపులో ఆకర్షణకి నిర్మల తట్టుకోలేకపోయింది. ★

## సవరణ

గతవారం (6-4-'60) సంచికలో 'ఆంధ్ర హృదయేశ్వరుడు శ్రీరాముడు' అనే ప్రత్యేక వ్యాసం, మొదటిపుటలోని రెండవ కాలంలోగల "శ్రీరాముడు ఆంధ్రుల ఇష్టదైవం" అనే వాక్యంతో మొదలవుతుంది. మొదట ప్రచురించిన "అయోధ్యారామయ్య" అనే పాట 63-వ పుట రెండో కాలంలో 'సాధ్వి కౌసల్య' తరువాయి చదవాలి. పాఠకులు ఈ సవరణ గమనించుకోగోరుతున్నాము.


## యువతులనుగురించి

పురుషుని జీవితభాగస్వామి యువతి. అట్టి యువతిని గురించి ప్రతి పురుషుడూ తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. స్త్రీలనుగురించి ప్రతి పురుషుడు తెలుసుకోవలసిన అనేక అద్భుత విజ్ఞాన విషయాలు 'యువతి' అనే తెలుగు పుస్తకంలో ఉన్నాయి. స్త్రీలను గురించి మీరింతవరకు కనీ వినీ ఎరుగని అనేక కుతూహల విషయాలున్నాయి. రచన ఎ. యస్. మూర్తి వెల రూ. 3-50 పోస్టు ఖర్చులు ఉచితం. మూర్తి అండు వినాయకం, 83, పిటర్స్ రోడ్డు, మద్రాసు-14 కు ఉత్తరం వ్రాస్తే మీకు పోస్టుద్వారా పుస్తకము పంపబడును.


"ఆంధ్రప్రదేశ్" పత్రిక కథానికల పోటీ

"ఆంధ్రప్రదేశ్" పత్రికలో ప్రకటించబడిన కథానికల పోటీకి కథలు పంపటానికి నిర్ణయింపబడిన కాలపరిమితి 1960 ఏప్రిల్ 1 నుండి 1960 జూన్ ఒకటవ తేదీవరకు పొడిగింపబడినది. ఈ పోటీ విషయమైన నియమాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వసమాచార పౌర సంబంధములశాఖ, హైదరాబాదు కార్యాలయం నుండి తెలుసుకోవచ్చు.


RATNAMS 'N'-OIL.

అంగవరములు బలహీనత చెంది, చిన్నదనమో తీరి యథాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి కలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.

డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904) మలకపేటబిల్డింగ్స్, ఆజంపూరామార్కెట్ వద్ద, హైద్రాబాద్ (దక్కన్) 2 A.P.

గ్రైపెండ్
బిడ్డల ఆరోగ్యాన్ని క్రమపరచును
అన్ని షాపులలోనూ దొరకును
వ్యాపార వివరములకు వ్రాయండి
ఎల్ఫ్రెడ్ హెరాల్డ్ ప్రైవేట్ లి.
మద్రాసు-7
57-76